## 3.05 దుఃఖం/నిరాశ వలన నిద్ర లేమి

లెన్ టావో 20 సంవత్సరములు కలిగినవాడు, అతడు ఒక ప్రధాన విశ్వవిద్యాలయములో కళాశాల విద్యార్థి. అతడు చదువులో ఎప్పుడు ఉన్నతమైన ఉత్తీర్ణతను కలిగి, ప్రతి సంవత్సరము ఉన్నత స్థాయిని కలిగి ఉండేవాడు. అతడు తన విజయాలను గురించి గర్వపడుతూ ఉండేవాడు, కాని విజయం సులభంగా అతనికి రాలేదు. లెన్ టావో తన పొరుగు తరగతి వారందరికంటే ఎక్కువ కష్టపడి చదవాలని భావించాడు. సామాన్యంగా తను చదివే సమయం ఎవరికి పంచుకోడు, ఎందుకంటే తను జ్ఞానంలేని వాడిగా కనబడకూడదని. తాను ప్రతి సంవత్సరం విద్యలో విజయాన్ని కోరుకోవడంలో చాలా కారణాలున్నాయి, కాని తన తల్లి తండ్రుల అసమ్మతిని తొలగించడమే తన ముఖ్యమైనది. అందరి తల్లి తండ్రుల లాగే లెన్ టావో తల్లి తండ్రులు కూడా తన తరగతులలో తను ఎంతకాలం గుర్తించుకునేంతగా తన ఉత్తీర్ణత మీద ప్రాముఖ్యతను పెట్టాడు. అతడు సరిగ్గా చదవకపోతే వాళ్లు చాలా నిరాశ పడతారని తనకు తెలుసు. నిజానికి, తను సరిగ్గా చదవకుండా వాళ్లను నిరాశపరిస్తే వాళ్లు తనను అంతగా ప్రేమిచరేమోనని చాలా బాధపడ్డాడు.

లెన్ టావో తరగతుల స్థాయిలో అదే ఉత్తీర్ణతను తాను కనుపరుస్తూ ముందుకు వెళ్లడం చాలా కష్టం అయ్యింది. తాను ఉన్నతమైన ఉత్తీర్ణతను సాధించాలంటే చాలా కష్టపడి, ఎక్కువ సేపు చదవాల్సి వస్తుంది. అప్పుడు అతని తరగతులలో స్థాయి కొద్ది కొద్దిగా తరుగుతూ ఉంది. తన పదర్శన కేవలం కొద్దిగా తగ్గినప్పుడు, తాను చాలా ఆత్రుతగా అయ్యాడు. తను బాధపడటం ప్రారంభించాడు, తాను నిద్రపోవాలని అనుకున్నప్పుడు, అది విఫలమౌతుంది. వాళ్ల ప్రయత్నాలన్నిటి తర్వాత కూడా తాను విఫలమయాడని వాళ్లు నేర్చుకున్నప్పటి తన తల్లి తండ్రుల ముఖములను తను ఊహించుకున్నాడు. అతని బాదలు చాలా తీవ్రమయ్యి, తన ఏకాగ్రతకు ఇబ్బంది కలిగించి, తన చదువుల స్థాయిని తగ్గించేంతగా అయ్యాయి. తాను ఇంకా తగినంతగా ప్రదర్శిస్తున్నాడు, కాని తను అనుకునంతగా కాకుండా, తన తల్లి తండ్రుల అంచనాలకు తగ్గటుగా కాదు.

లెన్ టావోకి నిద్రపోవడంలో సమస్య కలిగి ఉండటం ప్రారంభమయ్యింది. నీవు ఎక్కువ చదవడం వలన ఇలా జరుగుతుందని చెప్పిన ఒక స్నేహితునితో దీని గురించి పంచుకున్నాడు. వేరొక స్నేహితుడు తన ఇంకొక స్నేహితుడికి కూడా ఇలాగే నిద్రపోవడంలో సమస్య కలిగి ఉందని విన్నానని చెప్పాడు, అది గొంతు సమస్య వలన వచ్చిందని, దానికి శస్త్రచికిత్స చేయడం ద్వారా నయం కావచ్చని చెప్పాడని చెప్పాడు. చివరిగా, మూడవ స్నేహితుడు చెప్పాడు, తనకి కూడా అదే సమస్య ఉందని, వైద్యుని దగ్గరకు వెళ్లానని చెప్పాడు. వైద్యుడు తనకు సహాయపడేటువంటి మందులు ఇచ్చాడు, ఆ నిద్రపోయే సమస్యకి పరిష్కారం దొరికింది.

లెన్ టావో దగ్గరలో ఉన్న ఆసుపత్రికి వెళ్లి వైద్యుడిని సంప్రదించాలని నిర్ణయించుకున్నాడు. వైద్యుడు తన కథ గురించి అడిగాడు. లెన్ టావో తన కథను చెప్పాడు.

తాను రాత్రి నిద్రపోయే సమయంలో మద్య మధ్యలో లేవడం, ఒక్కోసారి ఉదయం లేచే సమయం కంటే తొందరగా లేవడం జరుగుతుందని చెప్పాడు. తాను నిద్ర లేమి గురించి చాలా బాధపడ్డాడు, ఎందుకంటే, తన విద్య ప్రదర్శనతో దేనిని జోక్యం చేయలేకపోయాడు. తాను శక్తి తగ్గిపోయి, తాను ఎక్కువ సమయం అలసటగా భావించాడు. తాను స్నేహితులకంటే వెనుక పడిపోయాడు. తాను వాళ్లతో చిన్నచిన్న పనులకు కుడా విసుగు కలిగి ఉంటున్నాడు. ఎక్కువ సమయం బాదగా, తక్కువగా భావిస్తున్నాడు. అతడు దేనిని అనంతగా ఆంనందించలేకపోతున్నాడు. తన ఏకాగ్రత తగ్గిపోయింది. ఒక కాగితంలోని మొదటి బాగమును చదివి చివరికి వచ్చేసరికి మొదట చదివిన దానిని మరచిపోతున్నాడు. తన గదిలో చదివి, గుర్తుపెట్టుకున్న వాటిని తన పరీక్ష సమయమందు గుర్తు తెచ్చుకోలేక పోతున్నాడు. ఇప్పుడు తన విద్య స్థాయి తగ్గిపోతూ, వైఫల్యం ఆసన్నమైనట్టే విధంగా ఉంది. జీవితం పనికిరానిదిగా, నిరీక్షణలేనిదిగా అనిపించింది. అతడు తన తల్లి తండ్రులకు, తన కుటుంబ స్నేహితులకు ఎలా ఎదురవగలడు? తన పట్ల తనకు ఆలోచనలు ఎప్పుడు ప్రతికూలంగా లేవు.

లెన్ టావో వైద్యునితో తను కేవలం మంచిగా నిద్ర పోగలిగితే చాలని చెప్పాడు. లెన్ టావో వైద్యునితో వైద్యం చేయించుకొని మందులు తీసుకొని తను మంచిగా నిద్రపోవడానికి సహాయపడిందని తన స్నేహితుని గురించి చెప్పాడు, అప్పుడు తను దాని ద్వారా చదువులో మంచి ఉత్తీర్ణతను కలిగి, తన తల్లి తండ్రులను సంతోషపెట్టగలడని చెప్పాడు.

వైద్యుడు లెన్ టావోతో తనకు కొన్ని నిద్రమాత్రలను ఇస్తానని చెప్పాడు, కాని ఆ మాత్రాలు నీ పాఠశాల, ఉత్తీర్ణత స్థాయి విషయములో సహాయపడి సమస్యకు పరిష్కారం అవుతుందని కాదు అన్నాడు. వైద్యుడు ఆ మాత్రాలను రోజు ఒకటి మాత్రమే వేసుకోమని, లేదంటే వేరే ఇతర రోగాలు రావచ్చని, లేదా మరణమయ్యే అవకాశం కూడా ఉందని చెప్పాడు.

లెన్ టావో నిద్ర మాత్రలను వేసుకుని కొంచెం మంచిగానే నిద్రపోయాడు, కాని వైద్యుడు చెప్పినట్టుగా అవి సమస్యలను పరిష్కరించలేవు అని చెప్పిన వాటిని తను గ్రహించాడు. ఏమైనా ఉంటే అవే వాటిని పెంచుతాయి. మరణం మాత్రమే మార్గం అని అనిపించడం ప్రారంభం కావచ్చు. తన జీవితం చూడటానికి చాలా వేదనగా ఉంది, మరణమే అతనికి విడుదలలా అనిపించింది. మరణించాలి, ఆత్మహత్య గురించిన ఆలోచన తరచూ ఎక్కువవుతున్నాయి. అతనికి అతను ఎలా చంపుకోవాలా అని ఆలోచించడం ప్రారంభించాడు. కొన్ని ఆలోచనల తరువాత, తను గదిలో ఉన్నప్పుడు ఇంకా ఎక్కువ మాత్రలను తీసుకోవాలని నిర్ణయించుకున్నాడు. తన గదిలో ఉన్న స్నేహితుడు ఇంటికి తిరిగి రావడానికి చాలా గంటల సమయం పడుతుందని, అ సమయానికల్లా చనిపోవచ్చని కనుగొన్నాడు. అయితే, తరువాత తన తల్లి తండ్రులకు ఇటువంటి నిరాశ పరిచే విషయాన్ని చేస్తున్నందుకు క్షమాపణ అడుగుతూ ఒక వ్రాత రాసి, చాలా ఎక్కువ మోతాదులో మాత్రాలను మింగి, చనిపోవడానికి తన పరుపు మీద తల వాల్చాడు. అతనిలో అతడు ఏడ్చి, తను వేసుకున్న మాత్రాల మత్తుకు నిద్రపోయాడు.

లెన్ టావో స్నేహితుడు మరల తిరిగి గదికి రావడానికి సిద్ధపడలేదు, కాని తను లెన్ గురించి బాధపడుతూ ఉన్నాడు, ఏదో ఒక కారణంచేత తను గదికి వచ్చాడు. అవును, అతడు గదలోకి వచ్చిన వెంటనే తన స్నేహితుడు పరుపు మీద ఉండటం, మాత్రల డబ్బా కాళిగా తన పక్కన ఉండటం చూసి విభ్రాంతిచెందాడు. అతను లెన్ టావో నాడి స్పర్శ చూశాడు. కాని నిరాశగా ఉంది. అతడు ఆంబులెన్స్ ని పిలిపించి తను ఎప్పుడు వైద్యం చేయించుకొను ఆసుపత్రికి తీసుకెళ్లాడు. తనకు చూసే వైద్యులు వైద్యం చేసి తను బతుకుతాడని అంతా సక్రమంగా ఉందని చెప్పారు.

తరువాత రోజు, లెన్ టావో ఆసుపత్రిలో తన గదిలో బలహీనంగా, తిన్నగా కూర్చొన్నాడు, కాని జీవం కలిగి ఉన్నాడు. ఏమి తప్పు జరిగిందని ఆశ్చర్య పడ్డాడు. ఈ ప్రయత్నం ఎందుకు విఫలమైనది? ఇప్పుడు, అతడు తన తల్లి తండ్రులకు, ఇతరులకు చాలా నిరాశ కలిగి ఉంటాడని అనుకున్నాడు. అతని జీవితం ఇంకా దిగజారిపోయింది.

లెన్ టావో స్నేహితుడు చిన్నగా తలుపు తట్టి, ఆ గదిలోకి వచ్చాడు. అతడు లెన్ ని ఎలా ఉన్నాడని, నీవు కోలుకున్నావు సంతోషం అని చెప్పాడు. లెన్ స్నేహితుడు చాలా బాధపడి, అతని కళ్లు చెదిరాయి. లెన్ టావో స్నేహితుడు తన సమస్యకు పరిష్కారం ఉందని చెప్పాడు. లెన్ టావో స్నేహితుడు తనతో తన జీవితానికి ఒక కారణం ఉందని చెప్పాడు. తన స్నేహితుడు తన స్వయ గౌరవం తగ్గిపోవడం గురించి బాదను చూచానని, విలువ కలిగిన భావాన్ని, ఆ నిజమైన విలువ ఎక్కడ నుండి వచ్చిందో నేను చూచానని చెప్పాడు. ఈ విశ్వాన్ని సృజించిన సృష్టికర్త తనని ప్రేమించి, తన కుమారుడైన యేసు క్రీస్తుని నా పాపాల కోసం పంపించాడని, అందుకే తన జీవితం విలువ కలిగి ఉందని లెన్ టావోతో చెప్పాడు. అంతే కాకుండా యేసు తనకు తానుగా ఎలా శిలువలో మరణించాడో తనకి వివరించి చెప్పాడు. బైబిల్ లో నుండి ఇది చదివాడు. "అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడి పరుచుచున్నాడు, ఎట్లనగా, మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మన కొరకు చనిపోయెను (రోమా 5:8). మొదట్లో, లెన్ టావో తను చెప్పుతున్నదానికి అడ్డగించాడు. తను దేవునికి తక్కువగా ఉండి, ఎవ్వరు అంతగా ప్రేమిస్తారా అని నమ్మలేక పోయాడు. కాని తరువాత ఐదు రోజులు లెన్ టావోతో కలిసి ఉంటున్న స్నేహితుడు యేసు అంటే తన జీవితంలో ఏమిటని, యేసు లెన్ టావోకి ఏమి చేయగలడు అని ఆయన గురించి పంచుకుంటూ ఉన్నాడు.

లెన్ టావో గదిలో కలిసి ఉంటున్న అతను బైబిల్ ఇలా చెబుతుందని చెప్పాడు. 'అందరూ పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు (రోమా 3:23)' అని చెప్పాడు. దీని అర్థం అందరూ అన్ని సమయాలలో పాపము చేసియున్నారు, ఆ పాపము దేవుడు వాళ్లు ఏమి కావాలనుకున్నాడో దానిని పొందలేక పోవడానికి కారణం అవుతుంది. లెన్ టావో స్నేహితుడు బైబిల్ గురించి ఇంకా చెబుతూ, 'ఏలయనగా, పాపము వలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపా వరము మన ప్రభువైన క్రీస్తు యేసు నందు నిత్య జీవము (రోమా 6:23).' దీని అర్థం మన పాపాలకు చెల్లింపు ఉంటుంది, చెల్లింపు, నిత్య

మరణం లేదా దేవుని నుండి వేరు కావడం, నిత్య నరకంలో ఉండటం. ఏదేమైనప్పటికి, యేసు క్రీస్తు అనే వ్యక్తి ద్వారా మనకు దేవుడు జీవితాన్ని ఇచ్చాడు. లెన్ టావో ఈ నిత్య జీవితం గురించి తెలుసుకోవడానికి చాలా ఆసక్తిగా ఉన్నాడు.

లెన్ టావో ఆసుపత్రి నుండి ఇంటికి వెల్లే ముందు వైద్యుడు లోనికి వచ్చి అతని వైద్యం గురించి మాట్లాడాడు. అతడు లెన్ టావోతో నిద్ర మాత్రలు దుర్వినియోగం చేశాడని చెప్పాడు. అవి కేవలం నిద్ర పట్టడానికే కాని తనకు తాను చంపుకోవడానికి కాదని చెప్పాడు. లెన్ టావో దీనిని అర్థం చేసుకున్నాడు. వైద్యుడు మరల తన ముఖ్య సమస్య నిద్ర కాదు, నిద్ర చాలకపోవడం కాదని తనతో చెప్పాడు. వైద్యుడు ఈ సమస్యకి వేరే మందులు కూడా సహాయపడవని లెన్ టావోకి చెప్పాడు. వైద్యుడు తనతో ఇది కేవలం దాగి ఉన్న సమస్యల యొక్క లక్షణమే అని చెప్పాడు. చాలా మంది మందులు సమస్యలను బాగుచేస్తాయని అనుకుంటారు కాని అవి కేవలం సమస్యలను తగ్గించగలవని వైద్యుడు లెన్ టావోతో చెప్పాడు. జీవితంలో కేవలం సాధించడం ముఖ్యమైనది కాదు కాని జీవితంలో సరియైన సమతుల్యం కనుగొనడమే ముఖ్యమని వైద్యుడు లెన్ టావోతో చెప్పాడు.

తన వైద్యుడు లెన్ టావోకి స్నేహితులతో కలిసి చేసే కొన్ని అలవాటులను చేసుకోమని లేదా తరచూ స్నేహితులతో కలిసి ఆడమని చెప్పాడు. ఆ విధంగా అతను కొంత మంది స్నేహితులతో స్నేహం, శారీరక వ్యాయామం కలిగి ఉండవచ్చని సలహా చెప్పాడు. చైనా వారు ప్రపంచంలో తరగతులు అంత ముఖ్యం కాదని ఉద్ఘాటిస్తారు. జీవించి ఉండటం, మనకు వీలైనంతా వరకు చేయడమే ముఖ్యమని వైద్యుడు లెన్ టావోతో చెప్పాడు. వైద్యుడు ఈ విషయాలు చెప్పినందుకు లెన్ టావో చాలా ఆనందంగా ఉన్నాడు.

వైద్యుడు లెన్ టావోతో పాఠశాలలో ఎక్కువ సమయం సలహాదారునితో గడపి, చదువులో ఎలా సమతుల్యంగా ఉండగలిగే విధానాన్ని కనుగొనమని, సమయాన్ని సర్దుబాటు చేసుకొని ఒత్తిడిని వ్యవహరించే విధానాన్ని కనుగొనమని సలహా ఇచ్చాడు. ఈ విషయాలలో తను ఎక్కువ పని చేయాలని వైద్యుడు అతనికి  చెప్పాడు. మంచి సమతుల్యాన్ని కనుగొను విషయములో తను ఒత్తిడిని ఎలా నిర్వహించాలో అర్థం చేసుకోగలడు.

కొంత సమయం తరువాత, లెన్ టావో తన గదిలో కలిసి ఉంటున్న స్నేహితుడు చెప్పిన యేసు అనే వ్యక్తిలో చాలా ఆసక్తి కలిగి ఉన్నాడు. తన స్నేహితుడు తనతో మనం మన పనుల ద్వారా కాకుండా ఆయనలో విశ్వాసం ద్వారానే యేసు క్రీస్తుని పొందగలమని తనకు వివరించాడు. బైబిల్ లో చెపుతున్న దీనిని చూయించాడు. 'మీరు విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడియున్నారు, ఇది మీ వలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియల వలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయ పడ వీలు లేదు (ఎఫెసీ 2:8,9),' మనం చేసే ఏది కూడా మనకు నిత్యజీవం ఇవ్వదు, అది దేవుని నుండి వచ్చిన ఉచిత బహుమానమని తన గదిలో స్నేహితుడు చెప్పాడు. ఇంకా బైబిల్ లో ఉన్న వేరే బాగమును తనకు చూయించాడు, 'మన పాపములలో మనం చచ్చిన వారమై ఉండగా క్రీస్తు మన కొరకు చనిపోయెను' (ఎఫెసీ 2:1),' దేవుడు మన పాపముల కొరకు కలిగ ఉన్న ప్రేమను దీని ద్వారా చూపిస్తున్నాడని తన గదిలో స్నేహితుడు పేర్కొన్నాడు. మనము దీనికి అర్హత కలిగిలేనప్పటికి దేవుడు తన ఏకైక కుమారుడైన యేసుని మన పాపముల కొరకు మరణించడానికి పంపించాడు. ఎంత గొప్ప ప్రేమ, అవును బైబిల్ లో వేరే వచనం ఈ విషయాన్ని చెప్తుంది, 'దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతి వాడును నశింపక నిత్య జీవము పొందునట్లు అయను అనుగ్రహించెను (యెహాను 3;16),' లెన్ టావో ఇటువంటి వ్యక్తిగత సంబందం యేసు అనే వ్యక్తితో కలిగి ఉండాలనుకుంటున్నాడు.

లెన్ టావో తనకు దేవునికి మద్య తన పాపము ఎందుకు కారణము అయ్యిందని అడిగాడు. దేవుడు పరిశుద్దుడు, అయన పాపమును భరించడు, భరించలేడని తన స్నేహితుడు పేర్కొన్నాడు. ఆయన పరిపూర్ణంగా పరిశుద్దుడు. అది మంచిది ఎందుకంటే ఒకవేళ ఆయన మారిన లేదా తనకు తాను రాజీపడిన, అప్పుడు ఆయనకు మన పట్ల ఉన్న భవిష్యత్ కార్యాలను మనం నమ్మే వాళ్లం కాదు. అందువలన మన పాపాలు దేవుని నుండి మనలను వేరుచేస్తాయి. అవును ఈ విభజన చాలా గొప్పది, ఈ ఖాళీని పూరించడానికి మనం ఏమీ వంతెన వేయలేం. అందువలన ఆయన మనలను ఎంతగానో ప్రేమించి తన కుమారుడిని మన పాపాల కొరకు మన స్థానంలో మరణించడానికి పంపాడు. మనలను ఆ శిక్షనుండి వేరు చేయడానికి

మన స్థానంలో మరణించడానికి యేసుని పంపించాడు. యేసు ఈ శిక్షను మన నుండి తీసివేయడం ద్వారా అది దేవుని ప్రేమ చూయిస్తుంది. మనం చేయవలసిందల్లా ఇది విశ్వాసము ద్వారానే తప్ప కాని మరి దేని వలన కాదని దీనిని నమ్మడమే.

లెన్ టావో తన పాపముల నుండి తనను రక్షించడానికి యేసు అవసరమని తెలుసుకున్నాడు. మరియు తన గది స్నేహితుడు కలిగి ఉన్న సంతోషం, సమాధానము, కారణము తనకు లేకపోవడం చూశాడు. తన గదిలో స్నేహితుడు తనకు ఇష్టమయితే తనను ఈ ప్రార్ధన చేయమన్నాడు. "యేసు, నీవు నా పాపముల కోసం ఈ భూమి మీదకు వచ్చిన దేవుని కుమారుడవని, దాని ద్వారా నేను నీతో పరలోకంలో ఎల్లప్పుడు జీవించి ఉండగలనని నమ్ముతున్నాడు. నేను నిన్ను అంగీకరించకుండా పరలోకానికి వెళ్లలేనని నమ్ముతున్నాను. దయచేసి నా పాపముల నుండి నన్ను రక్షించి నా హృదయంలోనికి రండి."

లెన్ టావో ఈ ప్రార్ధన తరువాత చాలా రోజుల తరువాత మొదటి సారి సంతోషముతో నవ్వాడు. విషయాలు భిన్నంగా ఉంటాయని భావించాడు. మరియు విషయాలన్నిటినీ తన తల్లి తండ్రులకు చేయాలని కూడా గ్రహించాడు. తన విద్యను కొనసాగించడానికి తన పరిస్థితిని విశ్వవిద్యాలయముతో చర్చించాలని కూడా గ్రహించాడు. అతనికి ఇక సమస్యలుండవని తెలుసు, కాని అతడు జీవితంలో ఇక ఒంటరి కాదు. తనకు జీవితానిచ్చిన యేసు ద్వారా మరియు ఈ విశ్వాన్ని సృష్టించిన దేవునికి ప్రత్యేక విలువ కలిగి ఉన్నాడని, దేవుడు ప్రేమిస్తున్నాడని తనకు తెలుసు. చివరిగా, దేవుడు తన జీవితాంతము నడిపిస్తాడని, తన వాక్యము ద్వారా తనకు నిర్ణయాలను తీసుకునే విషయాలలో జ్ఞానమును ఇస్తాడని నేర్చుకున్నాడు. లెన్ టావోకి, యేసు యొక్క ఈ నూతన జ్ఞానము తన జీవితాన్ని, తన ఆలోచనను ప్రత్యేకమైన దిశగా ఉంచాయి. యేసు క్రీస్తు అనే వ్యక్తిని బట్టి తన సమస్యలను మందులు లేకుండా పరిష్కరించు కోవడం, అదే ఒత్తిడితో కాకుండా, ఎక్కువ విధ్వంసక కాకుండా పరిష్కరించు కోవడం తనకు తెలుసు.